

# శత్రువు

## ఇచ్ఛాపురపు రామచంద్రం

చాలా సీరియస్‌గా ఉత్తరం రాస్తున్నాను... జె అండ్ జె కంపెనీకి. ఈ ఉత్తరం నా శత్రువు సంతకం పెడతాడు. పెట్టే ముందు చదువుతాడు. ఉత్తరం చదివేసరికి తనకి సిగ్గెయ్యాలి. నా మీద... నా భాష మీద అసూయ కలగాలి. అంతేకాదు.. ఆ ఆఫీసరు సీటుని తనకంటె అన్ని విధాలా నేనే అర్హుడినని మళ్లీ తెలిసి వచ్చి... నా ముందు తను అల్పుడిలా... ఆత్మ న్యూనతాభావం (ఇన్ ఫీరియారిటీ కాంప్లెక్స్) తో బాధపడాలి. అతనికంటె అధికమయిన నా తెలివి తేటలు... పాండిత్యం... భాష మీద అధికారం... అన్నీ అతనికి స్పష్టంగా తెలుస్తూ అతని ఆఫీసరు అహాన్ని కించపరచి వదలాలి. జరిగిన అన్యాయం మళ్లీ ఒకసారి గుర్తుకి వచ్చి అపరాధిననే భావన కలగాలి. తాను తీసుకున్న అధర్మమయిన గెలుపు అతన్ని హింసించాలి తప్ప ఆనందం మిగల్చకూడదు. అదే నా ధ్యేయం.

అతను అనాడు నాబాస్ కాదు. ప్రతిద్వంది మాత్రమే. ఇద్దరమూ ఎమ్.బి.ఏ. క్వాలిఫికేషన్ తోనే ఈ కంపెనీలో ఆఫీసర్ పోస్టుకి దరఖాస్తుచేశాం. వడపోతలో ఇంటర్‌వ్యూకి ఇద్దరమే మిగిలాం. నాది హైఫస్ట్ క్లాస్... అతనిది జస్ట్... నాలో ఫస్ట్ క్లాస్ కనుకా.. ఇది ప్రయివేట్ కంపెనీ కనుకా తప్పకుండా నేనే సెలక్టవుతానను కున్నాను ఆఫీసరు పోస్టుకి. కాని అతను ఉన్నత శ్రేణి సిఫార్సు తెచ్చుకుని అధర్మంగా సన్నోడించి అన్యాయంగా ఉద్యోగం గెలుచుకున్నాడు. నాకు పౌశ్మ మండింది. కసిరేగింది. నాకు ఉద్యోగం చాలా అవసరం. మళ్లీ యిటువంటి అవకాశం రాదేమో. ఐతే కంపెనీ మానేజింగ్ డైరెక్టరు ఒక ఆఫరిచ్చాడు. "సారీ రావ్! నీకు ఆఫీసరు పోస్ట్ ఇవ్వలేక పోతున్నాం. కాని నీ సమర్థతను మేము మార్కుల ద్వారానూ ఇంటర్‌వ్యూ ద్వారానూ గ్రహించాం కనుక నిన్ను వొదులు కొనూలేక పోతున్నాం. ప్లీజ్... ఇప్పటికి... క్లరికల్ పోస్ట్ కావపోయినా... అలాటిదే అనాలి... స్పెషల్ పోస్ట్ సృష్టిస్తున్నాం... మీకోసం. అంగీకరించి చేరండి. ఎం.బి.ఏ. అర్హతకు మేము అన్యాయమే చేస్తున్నాం, గత్యంతరంలేక కాని... వీలయినంత త్వరలో... మిమ్మల్ని ప్రమోట్ చేస్తాం."

ఆఫీసర్ కావలసిన వాడిని స్పెషల్ గుమాస్తాని కావలసి వచ్చినందుకు చాలా చింతిస్తూనే విధిలేక ఆ గుమాస్తా పోస్టునే అంగీకరించాను. అతి బాధాకరమయిన విషయమేమిటంటే— నా ప్రత్యర్థి క్రిందే నేను గుమాస్తాని కావలసిరావడం నన్నన్యాయం చేసినవాడే నాపై అధికారికావడం. ఇది పై వాళ్లకి సామాన్యంగా తోచవచ్చునేమో కాని, తన కంటె తక్కువ అర్హతలు కలవాడు తన కంటె పెద్దపీటమీద కూర్చుంటే చూడడంలో కలిగే బాధ తక్కువకాదు. ఏతావతా అతను నాకు ఆఫీసరుగా కాక శత్రువులాగే కనిపించసాగాడు. నేను నా పనినిచేయడం ద్వారానే అతని మీద పగతీర్చుకుంటున్నాను. నేను రాసే డ్రాఫ్ట్ మీద అతను కలం పెట్టే అవకాశం ఇవ్వడంలేదు. ఏ విషయంలోనూ నన్ను కరక్ట్ చేసే, సందివ్వడంలేదు. ఇలాగ అసిధారా వ్రతం చేస్తున్నాను ఆఫీసులో. ఐనా నా పగపూర్తిగా చల్లారడంలేదు. అతన్ని యింకా అవమానించాలి.

"బాబా!"

తలెత్తలేదు. సీరియస్‌గా మాటలు పేర్చుతున్నాను. (వర్డ్ కాయినింగ్) నేను పనిచేసేది ఫారిన్ డిపార్ట్‌మెంట్. అంటే పై కంపెనీలతో అర్జెన్ల విషయం ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా సంప్రదించడం. మాన్యు ఫాక్చరింగ్ కంపెనీకీశాఖ జీవనాడి. నా ఆంగ్ల భాషా పరిజ్ఞానమే నన్నీ శాఖలో కూర్చోబెట్టింది.

"బాబా!"

"ఊ..." విసుక్కుంటూ చూశాను, దీక్షా భంగమైనందుకు.

"అమ్మగారు " రహస్యంగా టేబులుమీద ఉత్తరం పెట్టి

"మీకిమ్మన్నారు " అన్నాడు ప్యూన్.

ఆశ్చర్య పోయాను. వాడు నా శత్రువు ఇంటి దగ్గర పనిచేసే బంట్రోతు. కంపెనీ అలాంటి సదుపాయం చేస్తుంది ఆఫీసర్లకి.

"ఏ అమ్మగారు!" నాకు వివాహం కాలేదు. నేనే చేసుకోలేదు.

"ఉష్... మెల్లగా... అయ్యగారమ్మగారే... ఉత్తరం చదువుకోండి. మీకే తెలుస్తుంది..." ప్రాథమిక కర్తవ్యం గుర్తుచేసి వెళ్ళి పోయాడువాడు. కవరు చేతిలోకి తీసుకున్నాను, ఆశ్చర్యపోతూనే. సన్నని సెంటువాసన. వ్రాస్తున్న డ్రాఫ్ట్ వదిలేశాను. కవరు చించాను సున్నితంగా. ఎందుకోనాకు చాలా ఆత్రతగా ఉండి— వేళ్లు వణుకుతున్నాయి.

"డియర్ రావ్!'

నేను కుముదినిని. బహుశా మీరు నన్ను మరచిపోయి ఉంటారు. సహజమే. చాలా మంచి రచయితలయిన మీకు జీవితంలో చాలా మంది తారసిల్లుతూంటారు. వారిలో అమ్మాయిలు తక్కువ ఉండరు. నేనర్థం చేసుకోగలను. జ్ఞాపకం తెచ్చుకోగలిగితే...

గతంలో మనం కలుసుకున్నాం... పెళ్లి చూపుల లో మీపేరు వినగానే... నేను చాలా కలలుకన్నాను.... మీవంటి ప్రసిద్ధ రచయితకు అర్థాంగిని కాగలనని చాలా ఆశపడ్డాను. కాని... నాకా అదృష్టంలేక పోయింది..."

లేదు. నిజంగా నాకే ఆ అదృష్టంలేక పోయింది. కుముదిని చాలా అందమైనది. వాళ్ల నాన్నగారు చాలా ధనవంతులు. ఆమెని నేను తొలిచూపులోనే... పెళ్లి చూపులలోనే ప్రేమించానంటే— అబద్ధం కాదు. ఆమెతో వివాహం జరిగితే నేను చాలా అదృష్టవంతుణ్నీ సుఖజీవినీ ఔతానని పించిందెందుకో. అందుకే ఏమీ ఆలోచించకుండా నా అంగీకారం అక్కడికక్కడే తెలిపేశాను ఆత్రంగా. కాని... వాళ్ల నాన్నగారికి నేను నచ్చలేదుట. నేనంటే— నా నిరుద్యోగం... నాకు వెనుక ఆస్తిలేక పోవడం...

నేను అతి సామాన్యుణ్ని కావడం.

నేనప్పటికే పేరు పొందిన రచయితని. కానీ— వ్యాపారస్తులూ... ఐశ్వర్యవంతులూ ఐన ఆయన దృష్టిలో రచయితకు ప్రత్యేకతా లేదు, రచన— లాభసాటి వ్యాపారం లాగ గొప్పదీకాదు.

ఐతే వాళ్లెందుకు నన్ను పెళ్లి చూపులకాహ్వానించారో నాకు తెలియదు. నన్నవమానించడానికా!

"మీరు నన్ను కాదన్నారుట..."

ఔను. మా గౌరవం కాపాడుకుందుకు అంతకంటె గత్యంతరం లేకపోయిందప్పుడు. వాళ్లు కాదంటారని తెలిసి ఆ మాట మేమే ముందని మా పరువు నిలుపుకోవలసి వచ్చింది. అదీ అసలు నిజం.

"నిజమే. మీవంటి గొప్ప రచయితలకు నేను తగనేమో? మీ ఊహలకూ అంచనాలకూ నా అందం ఎక్కడా సరితూగదేమో. ఏం చెయ్యగలమని— నిరాశతో ఊరుకున్నాను. నాకు మీ మీద ఎంత ఇష్టమూ ప్రేమా ఉన్నా ఆ రోజులలో నాలో తెగింపులేదు మరి. అందుకే మీ ప్రేమ నర్థించలేక పోయాను ఎదుటిపడి.

సరే. గత జలసేతు బంధనం వల్ల ప్రయోజనమేమిటి! డియర్ రావ్... మీరు నవ్వనంటే... చిన్నమాట. నేనూ కథలు రాస్తున్నాను. కొన్ని అచ్చయ్యాయి కూడా. ఐతే— ఈ విషయంలో మీ నుంచి

"గతంలో మనం కలుసుకున్నాం. పెళ్లి చూపులలో మీపేరు వినగానే... నేను చాలా కలలు కన్నాను...మీవంటి ప్రసిద్ధ రచయితకు అర్ధాంగిని కాగలనని చాలా ఆశపడ్డాను కాని... నాకా అదృష్టంలేకపోయింది..."

కాలాలూ అదృష్టాలూ ఉన్నవాడివే వరిస్తాయి)

"వీలయినంత త్వరలో... ఒక్కసారి మా ఇంటికి రారూ! మనం కొంచెం మాట్లాడుకుందాం. ఈ రెండేళ్లలోనూ మీరెంత మారిపోయి ఉంటారో అనుకుంటూంటే; ఇప్పుడు మీరెలా ఉన్నారో అని ఊహించుకుంటూంటే— తమాషాగా ఉంది. మిమ్మల్ని చూడాలని తహతహలాడుతోంది మనస్సు. ప్లీజ్... సాధ్యమైనంత తొందరలో వస్తారుగా! అన్నట్లు... మీ శ్రీమతిని కూడా తీసుకురండి. కథల గురించీ... చాలా విషయాల గురించీ బోలెడు మాట్లాడుకుందాం. మీకోసం ఆత్రంగా నిరీక్షిస్తూ... కుముదిని..." ఉత్తరం చదివానో లేదో— పిలుపు.




నేర్చుకోవలసిన మెలకువలూ, తీసుకోవలసిన సూచనలూ, సలహాలూ చాలా ఉన్నాయని నాకు తెలుసు. మీరు— మావారి ఆఫీసులోనే పనిచేస్తున్నారని తెలిసి ఎంత సంతోషించానో?"

కుముదినీ! నీకు ఆనందమే. కాని— నాకు మాత్రం దుఃఖం. ఎం.బి.ఏ. చదివి గుమాస్తా కావడం ఒక దౌర్భాగ్యమైతే నా ప్రతిద్వంది నాకు ఆఫీసరుగా ఉండడం మరో దౌర్భాగ్యం. నా శత్రువు— అటు ఆఫీసర్ పోస్టునీ... ఇటు నిన్నూ కూడా నా మంచి ఎగరేసుకు పోయాడన్నమాట. రాస్కెల్! వాడిననవలసిన పనేముందిలే... వ్యవస్థ అలా ఉంది. నదీనాంసాగరో గచ్ఛన్తి... (నదులు— సముద్రంలోనే చేరతాయి. అవ

"అయ్యగారు రమ్మంటున్నారు!"

లేచాను, విసుక్కుంటూ. ఈ అయ్యగార్ల కిదోజబ్బు. చీటికీ మాటికీ ఛాంబర్‌లోకి రప్పించుకోవడం— పనువ్నా, లేక పోయినా. అలా ఐతేతప్ప వాళ్ల గొప్పతనం తెలియదు కాబోలు, అహం సంతృప్తి చెందదు కాబోలు. స్టుపిడ్స్. అందరినీ అధికారపు అందలమెక్కిస్తే ఇలాగే ఉంటుంది. వీళ్లకి మానేజ్‌మెంటూ, అడ్మినిస్ట్రేషనూ నిజంగా తెలిస్తేగా!

"ప్లీజ్... బి సీటెడ్..." కుర్చీ చూపించాడు మనోహర్. కూర్చున్నాను— అసహనంగా. విధి ఎంత విచిత్రమైదని! అతని స్వివెల్ ఛెయిర్‌లో నేనుండాలి. నా ఈ కర్రకుర్చీలో అతను కుర్చోవాలి. కుముదిని— నాకు భార్య కావాలి. సరిగ్గా వ్యతిరేకంగా జరిగాయన్నీ. ఈ తారుమారంతటికీ కారణం— అతని కొక గొప్పవాడి సిఫార్స్ లభించడం!

"మిస్టర్ రావ్!"

"చెప్పండి—"

"ఆమధ్య— ఏదో మాటల సందర్భంలో— శ్రీమతితో అన్నాను, మీరిక్కడ పనిచేస్తున్నారని. ఒక ప్రసిద్ధ రచయితయిన మీరు— నాతో పనిచేస్తున్నారని..."

"పట్టెది. నువ్వలా చెప్పి ఉండవ్. అంతగొప్పరచయితా నాకింద గుమాస్తాయే, అని గొప్పగా చెప్పుకుని ఉంటావ్. నాకు తెలుసు"

"కుమిదిని... నా శ్రీమతి... మీ అభిమానట. మీ రచనలంటే చాలా ఇష్టమట. ఆమె నన్నొకటి కోరింది..."

"ఏమిటి!"

"నాకు కుముదినంటే చాలా ప్రేమ. ఆమె ఏం కోరినా తీర్చకుండా ఉండను... ఉండలేను. ఆమె కోరిన ఈ కోరికకు మీ సహకారం చాలా అవసరం..."

"ఏమిటి డొంక తిరుగుడు, సవ్యంగా చెప్పక!"

"మిమ్మల్ని— ఇంటికి తీసుకు వస్తానని ఆమెకు వాగ్దానం చేశాను. రావ్! ప్లీజ్... సేవ్‌మి. మీరు బ్రహ్మచారులు... సంసారమంటే..." నవ్వుతున్నాడు. నాకు పెళ్లి కాలేదని ఎత్తిపొడుస్తున్నాడు. రాస్కెల్. నాకు పెళ్లంటే కాలేదుకాని సంసారం గురించి నీకంటే ఎక్కువే తెలుసు. నా ముందు పోజువెయ్యకు.

"అలాగే" అవసరం కలిగి— వసుదేవుడు గాడిద కాళ్లు పట్టుకున్నాడట. ఇతను నాకు సంవత్సరాంతంలో కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్ వ్రాస్తాడు? అది ఎంత ఫార్మాలిటీ అయినా— చెరపడానికి చేటపెయ్య చాలదూ!

"థాంక్యూ. ఎప్పుడు!"

"మీ ఇష్టం—" అనకతప్పలేదు, మనసులో— అతనికి లొంగిపోతున్నందుకు చాలా అయిష్టంగా ఉన్నా.

"ఎలాగూ ఆఫీసు సమయం కానప్పుడేగా వస్తారు! కారు పంపించేదా!"

నీకు కారు కంపెనీ ఇచ్చిందని నాకు తెలుసుకానీ బడాయిపోకు. అమ్మపుట్టిల్లు మేనమామ కెరికే.

"అక్కర్లేదు. నేనే వస్తాను." అని నా సీటులోకి వచ్చి కూర్చుని ప్రణాళిక వేయసాగాను. ఈ శత్రువుని జయించడానికి నాకు మంచి అవకాశం లభిస్తూంది. కుముదిని కేవలం నా అభిమాన పాఠకురాలు మాత్రమే కాదు. యువ రచయిత్రి కూడా. ఆదశలో ఉండే బలహీనత నాకు తెలుసు. దానిని జాగ్రత్తగా వినియోగించుకుంటే— ఒకే దెబ్బకు రెండు పిట్టలు. నవ్వుకున్నాను ఆనందంగా.

* * *

కాల్‌బెల్ నొక్కాను. తలుపు తెరచుకుంది.

"మీరా? రండి..." ఆనందంగా ఆహ్వానించింది కుముదిని. నవ్వుతో లోపలికి అడుగుపెట్టాను. "బాగనే పోల్చుకున్నారే!"


"మీరు మాత్రం!" అందామె నడుస్తున్నదల్లా— ఆగి— వెనుతిరిగి.

"అసలు మిమ్మల్ని మరచిపోతేగా!" మందహాసంతోపాటు మొదటి బాణం సంధించాను.

ఆమెలో కొంచెం ఆశ్చర్యం. ట్యూబ్ లైట్ వెలుగులో ఆమె చాలా అందంగా ఉంది— నే నాశించిన దానికంటే, ఊహించిన దానికంటే.

"ఏం తీసుకుంటారు మీరు! బోర్నవిటా, కూల్‌డ్రింకా!" హాట్ డ్రింక్ అందామని పించింది. "కూల్‌డ్రింక్" అన్నాను.

విసుగు






## వాషన్‌వేర్

"అదేమిటి తడిసిన షర్ట్‌ని వేసుకున్నావ్?" చల్లగా ముద్దగా వున్న షర్ట్‌ను చూస్తూ వింతగా అడిగాడు ఫ్రెండ్‌ని.

"ఈ షర్ట్‌మీద 'వాష్ ఎన్ వేర్' అని వుందిగా అందుకే" అమాయకంగా జవాబిచ్చాడు.

—ఆర్.దమయంతి (సికింద్రాబాద్)

"మీ శ్రీవారు లేరూ!" అమాయకంగా అడిగాను.

"అదే దురదృష్టం... క్యాంప్ వెళ్లారు. అఫ్‌కోర్స్— ఆయనకి సాహిత్యం మీద ఎక్కువ అభిరుచేమీలేదు..."

విషపునవ్వు నవ్వాను.

"మీ శ్రీమతిని తీసుకు రాలేదేం!"

"నాజీవితంలోకి ఏ స్త్రీ శ్రీమతిగా రానంది."

"ఎందుకని!"

"నేనొకరిని ప్రేమించాను. అందుకని."

"ఎవరిని!"

"ఎందుకులెంటి..." నిట్టూర్చాను. డ్రింక్ తాగడం అయింది.

"ఇక్కడ కూర్చుందామా, డాబా మీదకు వెళ్దామా!"

"వెన్నెల... కొబ్బరి చెట్లు... ఉంటే నాకు డాబా మీద కూర్చోడం చాలా ఇష్టం. బహుశా మీకూను. ఏం!"

"ఔను. పదండి" దారి తీసిందామే, చిన్న తివాచి పట్టుకుని. నౌకరు కూడా లేడన్నమాట. ఎంత అదృష్టవంతుణ్ణి?

"చెప్పండి..." అన్నాను.

"నేనా? నాదగ్గరేముంటాయ్! మీరే చెప్పాలేమన్నా..."

"మీ కభ్యంతరం కాకపోతే సిగరెట్ కాల్చుకుంటాను..." లాంఛనంగా అని— సిగరెట్ అంటించి— " మీ కథలు చదివాను— రెండో మూడో మాత్రమే. మీపేరుతోనే వచ్చాయికదూ!" అన్నాను.

"నిజం?!" ఆమె చాలా థ్రిల్లింగ్‌గా ఫీలయినట్లుంది నా మాటలకి. నే నామె కథలు చదవడం నిజానికి అంత గొప్పపనేమీ కాదు.

"చూడండి. నేను అపరసత్య హరిశ్చంద్రుడిని...."

"ఐతే— ఆ కథలు చదివితే మీకే మనిపించింది!"

"శిల్పం కొరవడి— చప్పగా ఉన్నాయికానీ— రచయిత్రి కొంచెం కృషి చేస్తే— నిజంగా మంచి కథలు వ్రాయగలదని...."

"థాంక్స్. మీలాగ నిజం చెప్పేవారంటే నాకిష్టం."

తరువాత అన్నీ చకచక జరిగిపోయాయి. ఆమె నన్ను



## జంతువు

"తొంభై తొమ్మిది గుడ్లు ఎలాగూ మింగావు. ఇంకొక్కటి మింగితే వంద అయ్యేవిగా" నిరుత్సాహంగా చెప్పాడు.

"అంటే నీ వుద్దేశ్యం ఏమిటి? ఆ ఒక్క గుడ్డుకోసం నన్నో జంతువు అన్పించుకోమంటావా అందరిచేత?" కోపంగా అరిచాడు.

—ఆర్.దమయంతి (సికింద్రాబాద్)

కథలు వ్రాయడం నేర్పమనికోరింది. "గురుదక్షిణ!" నవ్వాను.

"మీరు కోరిందిస్తాను."

"దేవుడాటాక— తెప్పతగలెయ్యరు కద!'''

ఆమె కళ్ళల్లోకి నీళ్లువొచ్చాయి. "నేను— కృతఘ్నురాలినీ విస్వాస ఘాతకురాలినీ కాను."

"ఛ. సరదాగా అన్నానంతే." ఆమె కనులు తుడిచాను.

మర్నాటినుంచే నా శత్రువుకి కష్టాలు ప్రారంభమయ్యాయి. చిన్నరచయితకు— పెద్ద రచయిత అద్భుతంగా కనిపిస్తాడు కొన్నాళ్లు. ఆ గ్లామర్ చెరిగిపోయేలోగానే నేను నాధ్యేయం సాధించేసుకోవాలి. పగతీర్చుకోవాలి.

పార్కుకి వచ్చింది కుముదిని. ఆ వేళ— శిల్పం, శైలి... గురించి మాట్లాడుకున్నాం. ఆమె యింటికి వెళ్లేసరికి రాత్రి ఎనిమిది? ఓ సాయంత్రం బీచ్‌లో ఇతివృత్తం మాటల మధ్య— వళ్లు మరచిపోయినట్లు ఆమె చేతులను నా చేతుల్లోకి తీసుకోడం. ఆమె ఏమీ అభ్యంతరం చెప్పేదికాదు. పాత్రల చిత్రణ గురించి— మేము ఒక హోటల్ రూఫ్‌గార్డెన్‌లో చర్చించుకున్నాం. ఆమెను నేను హిప్నటైజ్ చేస్తున్నాను దాదాపు. ఆమెకు అంతా కాళీయే కనుక రోజుకో కథ రాసుకొచ్చేసేది. దాని మీద అభిప్రాయమూ, సవరణలూ... ఊరించేవాడిని. ఆమె నా గదికి కూడా వచ్చేసేది నేను రమ్మంటే. వ్యసనంలో పడిన వాళ్లూ రచనలో పడినవాళ్లూ యుక్తాయుక్తాలు మరచిపోతారు మరి.

ఆమె కథలను అతిత్వరగా అచ్చువేయించే వాడిని. చేతిలో ఒకటి రెండు పత్రికల సంపాదకులుంటే ఎలాటి రచనలనైనా ప్రచురించొచ్చు. ఇలా నే నామె కథలను అచ్చువేయించడంతో— ఆమె నాకు మరీ వశమైపోయి— నామాట ఆమెకు వేదవాక్కయిపోయింది.

ఆపీసులోనూ— ఊళ్లోనూ స్కాండల్స్.

అవినాకు గర్వం కలిగించేవీ— నా శత్రువు కవమానం కలిగించేవీ. ఆ వేళ— మనోహర్ పిలిచాడు. ఎందుకో నాకు తెలుసు. నిర్లక్ష్యంగా వెళ్లాను.

"ప్లీజ్... రావ్... నాదొక చిన్న అభ్యర్థన..." గాద్గదికంగా ఉంది కంఠం.

"ఏమిటి!"

"మన సమాజంలో కొందరు చాలా ఔన్నత్యాల కెదిగిపోతారు. మిగిలిన చాలామంది— దిగువనే ఉండిపోతారు. క్రింద స్థాయి నుంచి పై స్థాయివాళ్లని చూడబోతే— ఆకాశంలో విమానంలా అల్పంగా కనిపించి..."

"మీరు ఆఫీసు విషయాలు మాట్లాడేందుకు పిలిచారనుకున్నాను." కథలు చెప్పొద్దని సున్నితమయిన మందలింపు జోడించాను గొంతులో.

"ఇంటి దగ్గరయితే— కుముదిని బాధపడుతుందని. క్లుప్తంగా ముగించేస్తాను. రావ్! మీరూ, కుముదినీ రచయితలు. ఉన్నతులు. నాకు సాహిత్యం మీద అభిరుచిలేకపోయినా— రచయితలంటే గౌరవమూ. ఉన్నతమయిన అభిప్రాయమూ ఉన్నాయి. నిజానికి మీరు అల్పంగా ప్రవర్తించరు. కాని... మీ యిద్దరి గురించీ నలుగురూ... అబద్ధమే అని నాకు తెలుసు... కాని.. నీచంగా అనుకుంటున్నారు. ఇది— మంచిదికాదు..."

"ఎవరికి!" నవ్వుదామనుకుని అడిగాను. తన భార్యని అదుపులో పెట్టుకోలేక— నాకు హితబోధచేస్తున్న అతని మీద జాలేవేస్తూంది.

"నిజానికి— మీకే."

త్రుళ్లిపడ్డాను. మనోహర్ నన్ను మాయచేయబోవడం లేదుకదా!

"మగవాడివి. నాకు— నిందల వల్ల వచ్చే నేమి


### * హిప్నాటిజం నేర్చుకోండి *

హిప్నాటిజం స్వయంగా నేర్చుకోండి. హైదరాబాదులో ప్రతీనెలా ప్రాక్టికల్ ట్రయినింగ్ క్లాసులుంటాయి.

హిప్నాటిజాన్ని పోస్టుద్వారా నేర్చుకోవచ్చు.

హిప్నాటిజం అంటే ఏమిటి? హిప్నాటిజం నేర్చుకుంటే లాభమేమిటి? మొదలైన హిప్నాటిజం కోర్సు వివరాలు తెలియజేసే ప్రాస్పెక్టస్ కొరకు రు.5/- లు ఎమ్.ఓ చేయండి. ప్రాస్పెక్టస్ కొరకు అని వ్రాయండి.

### *మీరు రోగులా*

మీ వ్యాధిని స్పెషలిస్టులు కూడా తగ్గించలేక పోయారా? హోమియోపతీ, యోగ, హిప్నోథెరాపీల ద్వారా మీ వ్యాధి తగ్గడానికి అవకాశం వుంది.

నత్తి, నపుంసకత్వం, భయాలు, త్రాగుడు మొదలైన దురభ్యాసాలు తగ్గిపోతాయి. ఎక్కడా తగ్గని వ్యాధులకు సంప్రదించండి.

చికిత్సా వివరములకు రు.5/ లు ఎమ్.ఓ చేయండి. చికిత్స కొరకు అని వ్రాయండి. మీ కేసు వివరాలు వేరే వుత్తరం వ్రాయండి. మీ వ్యాధి తగ్గుతుందో, తగ్గదో, తగ్గేటట్లయితే చికిత్సకు ఎంతకాలం పడుతుందో, ఎంత ఖర్చవుతుందో, మొదలైన వివరాలన్నీ పోస్టుద్వారా మీకు తెలియచేయబడతాయి.

పోస్టుద్వారా చికిత్స చేయడం సాధ్యం కాదు. డాక్టర్ వాసూస్ హోమియోపతీ, యోగ & హిప్నోథెరపీ హాస్పిటల్, H.I.G. , బ్లాక్ 4, బాగ్‌లింగంపల్లి (చిక్కడపల్లి) హైదరాబాద్ 44.





నూతన యవ్వనం పొందండి!

జీవితములో పోగొట్టుకున్న యవ్వనము, నరముల బలమును తిరిగి పొందుటకు ఇతర చికిత్సల వలన ప్రయోజనము పొందక విసుగు చెందినవారు సంపూర్ణ సుఖము పొందుచున్నారు!

భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన

కవిరాజ్
డా॥ డి. హనుమంతరావు

మహంకాళి వీధి, సికిందరాబాదు. (GOVT REGD)

సలహా ఫీజు 10/-రూ. * మందుల ఖర్చులు ప్రత్యేకం.

సంప్రదించు వేళలు:
ఉదయం 8 నుండి 12 వరకు పగలు 3 నుండి 7 వరకు.
ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.

శాస్త్రీయమైన ఆయుర్వేద పద్ధతులతో చికిత్స చేయబడును

ఉండబోదు.'' ఖచ్చితంగా అన్నాను. ''పోతే... కుముదిని విషయం— మీరు చూసుకోవలసింది.''

అతను నవ్వాడు. ''కుముదిని గురించి ఆత్రత చెందవలసిందేమీలేదని నాకుతెలుసు. ఎందుకంటే... మేము భార్యాభర్తలం మాత్రమే కాము, ప్రేమికులం కూడా.''

కిందపడినా నాదే గెలుపనడమంటే ఇది కాక మరేమిటి! కుముదిని నాకిచ్చిన గురుదక్షిణ వాగ్దానం సంగతి తెలిస్తే ఈ మానవుడేమైపోతాడు!

ఈ సాయంత్రమే నేనామెను కలుసుకోబోతున్నాను. ఆమె సీరియల్‌ని ప్రచురించేందుకొక సంపాదకుణ్ని ఒప్పించాను. అంగీకారపు లేఖ నా జేబులో ఉంది. మరో అరగంటలో ఆమెకి టెలిఫోన్ చేసి సాయంత్రం ప్రోగ్రామ్ ఫిక్స్ చేస్తాను. సీరియల్ ప్రచురించబడుతూందన్న ఆనందంలో ఆమె గురుదక్షిణగా నేనేమడిగినా కాదనదు. ఈ రాత్రి ఆమె యింటికి తొందరగానూ వెళ్లదు, మామూలుగానూ వెళ్లదు. నేనూను. ఈ రాత్రి క్లయిమాక్స్. నా ప్రణాళిక పూర్తవుతుంది. ఆమె మీదా అతని మీదా నా పగ చల్లారుతుంది. శత్రుత్వం తీరుతుంది. రేపటి నుంచి— నాలో రాక్షసుడుండడు. నేను మామూలు మనిషిగా మిగులుతాను.

''సరే... మీరు రచయితలు... మీకెక్కువ చెప్పనక్కరలేదు. వెళ్లండి...''

విసురుగా వచ్చేసి వెంటనే టెలిఫోన్ చేశాను కుముదినికి. ఓ పావులో డిన్నరు. నాకు తెలుసు— కుముదిని నుంచి రెండో మాట ఉండదని. నా ఆధ్వర్యంలో ఆమె వ్రాసిన సీరియల్. ప్రముఖ వార పత్రికలో ధారావాహికంగా ప్రచురించబడబోతున్నట్లు ఉత్తరం నావద్ద ఉంది!

చలికాలం కావడాన ఆరుగంటలకే చీకటి పడిపోయింది. పున్నమి కావడాన— వెన్నెల— ముందే వచ్చేసింది. రూఫ్ గార్డెన్— బాగుంది; చిన్న చిన్న అపార్ట్‌మెంట్స్‌తో ఆవిభజనలు— చెక్కలతో కావు— పూలమొక్కలతో. ఐనా అటుమనుషులిటుకనపడరు.

చిన్నచలి... వెన్నెల... ఎదురుగా కుముదిని... చాలా అందంగా, ఆనందంగా. వాతావరణం మహబాగుంది.

ముందు ఇంకా కార్యక్రమం ఉందికనుక ఒకే ఒక్క లార్జ్ పెగ్ స్కాచ్ నాకూ, ఆమెకు లెమనేడూ ఆర్డర్ చేశాను. వచ్చాయి.

తీసుకుంటూ—

''అభినందనలు—'' అన్నాను నవ్వుతో.

''ఇది— మీచలవే'' అందామే.

''చాలా సర్క్యులేషన్ కల పత్రిక... కనుక నువ్వు చాలా పాపులర్ అయిపోతావు. అప్పుడు నా బోటి వాళ్లం జ్ఞాపకం ఉంటామో ఉండమో...''

''ఎంతయినా నేను మీ శిష్యురాలినేకదా!''

''గురువయిన మగరచయిత కంటే శిష్యురాలయిన స్త్రీ రచయితకే విలువెక్కువ నేటి రోజుల్లో.''

''నా విషయంలో అలాకాదు.''

''ఎందుకేనా మంచిది... నా గురుదక్షిణ... ముందే వసూలు చేసుకోడం మంచిదేమో...'' కొంటెగా నవ్వాను.

''నేనూ ఇవాళే ఇవ్వాలనుకుంటున్నాను. డిన్నర్ అయ్యాక.'' చిలిపిగా... ఊరిస్తున్నట్లు నవ్వింది.

నా హృదయం ఉరకలు వేస్తోంది.

శరీరం తొందరపడుతోంది. ఇవాళ కుముదిని మరీ అందంగా ఉంది. ఆరేడు నెలల— దీర్ఘకాలిక ప్రణాళికకీ రాత్రితో స్వస్తి పలకబోతున్నాను. నన్ను ఆనాడు నిర్ధనుడినని తిరస్కరించి నందుకూ, నన్ను అన్యాయంగా గెలిచినందుకూ— పగతీర్చుకోబోతున్నాను నా శత్రువుల మీద. రేపటి నుంచి హాయిగా ప్రశాంతంగా ఉంటుంది మనస్సు. నిప్పు— కట్టెను దహించినట్లు ఇన్నాళ్లుగా పగ నా హృదయాన్నెలా దహించి వదులుతూందని?

డిన్నర్ ఆర్డర్ చేసింది— ఆమే.

ఒక గంటకి... కథలమీదా నవలలమీద మాట్లాడుకుంటూ భోజనం పూర్తిచేశాం. నేను సిగరెట్ అంటించాను.

''మనం— కిందకి వెళ్దాం.'' అందామె.

''పద—'' అన్నాను ఆమె చేతిని ఒక్కసారి నొక్కివదలి. క్రిందకు వచ్చి లాంజ్‌లోంచి నడచి - పన్నెండో నంబరు గదిముందు ఆగాము. నేనేంకోరతానో కుముదినికి ముందే తెలుసన్నమాట. మంచిదే. బోలెడంత డైలాగ్ సేవ్ చేసింది.

రూమ్ తలుపు తెరచుకుంది.

అక్కడ— చాలా అందమయిన అమ్మాయి. కుముదిని కంటే చిన్నదీ, చాలా చక్కనిదీ.

నేను కొంచెం కోపంగా కుముదిని వేపు చూశాను. పానకంలో పుడకలా ఇప్పుడే కొత్త పాత్రల ప్రవేశమేమిటో క్లయిమాక్స్‌లో!

''లావణ్య. మీఫాన్.''

''ఊ'' చిరాకుగా ప్రతినమస్కారం చేశాను.

''లావణ్యా? చెప్పానుగా... రావ్‌కి ఆడవాళ్లంటే కొంచెం చిరాకు. నేను కథలు రాయడం నేర్చుకుంటూండడం బట్టి నాతో కొంచెం చనువుగా ఉంటాడంతే.''

ఆమె నవ్వింది. అప్పుడు గమనించాను ఆమె అందాన్ని మరింత పరీక్షగా లావణ్య ముందు కుముదిని వెలా తెలాపోతుంది.

''ఈమె మీ మానేజింగ్ డైరక్టర్ శర్మగారమ్మాయి. కథలు రాసే సరదాలేదు కానీ తెగచదువుతుంది. మీ కథలంటే ఇష్టం...'' కొంచెం పళ్లు దగ్గరకు తెచ్చుకున్నాను. ఈ అమ్మాయి చాలా అందమయినదే కాదు, ఎమ్.డి. తాలూకు కూడా!

''థాంక్స్'' నవ్వు తెచ్చిపెట్టుకున్నాను.

''రావ్? ఈమె— మిమ్మల్ని పెళ్లి చేసుకోవాలనుకుంటూంది...'' త్రుళ్లిపడ్డాను. ''కుముదినీ!''

''మీగురించి నేనంతా చెబుతూ వచ్చాను. ఇలా డైరక్టుగా మిమ్మల్ని చూడడం లావణ్యకిది ప్రథమంకానీ— మీగురించి నా ద్వారా వినడమూ దూరం నుంచి చూడడమూ...''

''అదికాదు... ఆమె ఒక గుమాస్తాని... నాలాటి గుమాస్తాని...'' ఎక్కడి నుంచి ఊడిపడ్డాడో మనోహర్? ''ఆమెను చేసుకున్నాక మీరు గుమాస్తాగా ఉండరు. లావణ్య మిమ్మల్ని ప్రేమించిందనగానే ఎమ్.డి. మీ రికార్డంతా స్వయంగా చూశారు. మీ డ్రాఫ్టింగూ అదీ ఆయనని చాలా ముగ్ధులని చేశాయి. మీరు లావణ్యని వివాహం చేసుకుందుకంగీకరించగానే— మీరు ఆఫీసరైపోతారు. తరువాతింకేముంది! ఎమ్.డి. గారల్లుడికి ప్రమోషన్లకు కొదవా!''

''ప్లీజ్... రావ్... నాకు మీరూ, లావణ్యా కూడా మంచి స్నేహితులే. నాకు నమ్మకముంది— మీరిద్దరూ ఒకరికొకరు తగిన వారినీ, మీ వివాహం విజయవంతమౌతుందనీ. అందుచేత అనవసరంగా...''

''అదికాదు... నేను లావణ్యకు తగుదునా...''

''అమ్మయ్య. ఖచ్చితంగా తగుతారు. మీరిద్దరూ మాట్లాడుకోండి. మేము అవతలి అపార్ట్‌మెంట్‌లో ఉంటాం. మీ మాటలయ్యాక పిలిస్తే యిళ్లకి వెళ్దాం.'' రెండు అపార్ట్‌మెంట్లకీ మధ్యనున్న తెరనిలాగుతూ— ఒక్కసారి నావేపుచూసి నవ్వింది కుముదిని.

నామనసు— లావణ్య వేపూ... ఆమెతో ఆడవలసిన మాటల వేపూ పరుగెడుతోంది.

మనోహర్‌కీ కుముదినికీ కృతజ్ఞతలు— మనసులోనే తెలుపుకుంటూ—

లావణ్య వస్తూంటే

ఆహ్వానించడానికి లేచాను, మందహాసంతోనూ, మలిన రహితమయిన మనస్సుతోనూ. *

**అనుమానం**

